ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ
బుధవారం 5-11-2025 పేజీలు : 9



## పంటనష్ట సర్వేను పూర్తి చేయాలి

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరణ చేయాలి

-ఇండ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

-స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

9

# 'తెల్ల'బోతున్నారు..



వరంగల్ : పత్తి రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అతివృష్టి, అనావృష్టిని తట్టుకొని పంటను కాపాడుకున్న పత్తి అమ్ముకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాలో ప్రతి ఏటా పత్తి రైతులకు దూది పూల దుఃఖాన్ని మిగిలిస్తుంది. జిల్లాలో పత్తి రైతులు అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు నష్టాన్ని చవిచూడగా, పంట చేతికొచ్చే దశలో మొంథా తుఫాన్ కూడా కలవరపెట్టి పోయింది. మిగిలిన పత్తి దిగుబడిపై ఆశలు పెంచుకున్న రైతులకు నిబంధనల కత్తి మెడపై వేలాడుతోంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకుని మద్దతు ధర పొందవచ్చని ఆశపడ్డ నిరాశ మిగిలింది. సీసీఐ కొనుగోళ్లలో కొర్రీలు పెడుతుండడంతో రైతులు మళ్లీ దళారులే దిక్కా అనే అయోమయ పరిస్థితిలో పడ్డారు. పత్తి కొనుగోలు కోసం జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఐదు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. గతంలో లేనివిధంగా కొత్తగా కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్‌ను తీసుకు వచ్చింది. రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిలో 8 తేమ శాతం కంటే తక్కువ ఉంటే క్వింటాలకు రూ.8110, తేమ 10 శాతం ఉంటే క్వింటాలుకు రూ.7947, తేమ 11శాతం ఉంటే రూ.7866, తేమ 12 శాతం ఉంటే రూ.7785 మద్దతు ధర చెల్లిస్తారు. గ్రామాల్లో రైతులకు స్మార్ట్‌ఫోన్లు ఉండవు. దీంతో స్లాట్ బుక్ చేసుకోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలోనే సీసీఐ పత్తి కొనుగోళ్లలో పరిమితి విధించడం రైతుల్లో ఆందోళన కలిగించింది.

గత సంవత్సరం సీసీఐ ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసింది. ఈసారి ఎకరానికి 7 క్వింటాళ్లకే పరిమితి విధించింది. సీసీఐ నిర్ణయానికి వ్యతిరేకంగా రైతులు, వారికి మద్దతుగా అఖిలపక్ష పార్టీల నాయకులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా..

4 లో..

### -పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం,నవంబర్04(ప్రజాజ్యోతి): మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి భాస్కర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి భాస్కర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను ఓదార్చి పరమార్శించారు.అనంతరం ఆర్థిక సహాయం అందించారు.కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడి కుమారుణ్ణి పరామర్శించిన ఎమ్మెల్యే:తిమ్మాపురం గ్రామానికి చెంధిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు అడ్డగట్ల రమేష్ కుమారుడు అడ్డగట్ల విజయ్ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే మంగళవారం రోజున వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని అధైర్యపడొద్దు ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చి పరామర్శించారు.మాజీ సర్పంచ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే:మండలంలోని తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ మాధినేనిరాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నడని తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మంగళవారం రోజున ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.



# మౌళిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి

**-నల్లబెల్లిలో ఎమ్మెల్యే పర్యటించాలి -చింతకింది కుమారస్వామి**




**నల్లబెల్లి/ నవంబర్ 4 (ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి, మండల కేంద్రంలో పేరుకుపోయిన మౌళిక సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తక్షణమే పర్యటించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి కోరారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీఆవరణలోమంగళవారంసిపిఐమంగళవారంనాయకులు కడియాల క్రాంతికుమార్, బీసీ నాయకులు మామిండ్ల అయిలయ్య, ఎండి నన్నేసాహెబ్, కోల లింగయ్యలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ నల్లబెల్లి ప్రధాన రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, రోడ్డు పక్క కాలువలు కూలిపోవడంతో రోడ్డు ఇరువైపులా పిచ్చిమొక్కలతో నిండిపోయాయని తెలిపారు. విద్యుత్ స్తంభాలు రోడ్డు మధ్యలో ఉండటం వాహనదారులకు ఇబ్బందిగా మారిందన్నారు. అంతర్గత రహదారులు వెడల్పు లేక, సైడ్ కాలువలులేక వర్షపు నీరు నిలిచి అసౌకర్యం కలిగిస్తున్నదన్నారు.సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం, సంతకు ప్రత్యేక స్థలం కేటాయించడం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడివో, పాఠశాల ప్రాంగణాల్లో సీసీ రోడ్లు వేయడం వంటి పనులు తక్షణం చేపట్టాలని కోరారు.అలాగే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు చేతివృత్తిదారులకు మండల కేంద్రంలో వ్యాపార కేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ చేసి, వృత్తిదారుల సముదాయం నిర్మించాలని ఎమ్మెల్యే మాధవరెడ్డికి విజ్ఞప్తి చేశారు.


# మైలారం మడేలయ్య స్వామి గుడి కి 20,000 రూపాయలు విరాళం

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి నవంబర్ 4 ప్రజా జ్యోతిః**
రాయపర్తి మండలం మైలారం గ్రామంలోరజక కులస్తుల వినతి మేరకు వారి కులదైవం మడేలయ్య గుడి కి టైల్స్ వేయడానికి సహాయం కావాలని సంఘము నాయకులు కోరగా తక్షణమే స్పందించి మడెలయ్య స్వామి గుడి నిర్మాణనానికి ఎస్ ఆర్ ఆర్ ఆధ్వర్యంలో మంగళవారం 20,000 రూపాయలు సంఘము నాయకులకు అందించినారు. ఈ విరాళాన్ని ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి వారికి అందించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, నరేష్ నాయుడు, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, సురేందర్ రెడ్డి ,రజక సంఘము నాయకులు గుడెల్లి వెంకటయ్య, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి



**టేకుమట్ల నవంబర్ 4 ప్రజాజ్యోతి న్యూస్:**
మండల కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ షెడ్యూల్ కులాల హాస్టల్స్ ఏర్పాటు చేయాలని మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్,విసికె,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.మంగళవారం రోజు టేకుమట్ల మండల కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ హాస్టల్ తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్,జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్,విసికె రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబలా అనిల్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో చదువుతున్న పిల్లలకు వసతి గృహాలు లేక ఇబ్బంది పడుతూ ఉన్నారు.ఈమండలంలో చదువుతున్న విద్యార్థులు కాలేజీ లేక దూరపు ప్రాంతాలకు వెళ్లి చదువుకోడానికి ఆర్థికంగా తల్లిదండ్రుల పైన భారం పడుతుంది రాకపోకల ఇబ్బంది కలుగుతుంది కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కాలేజీతోపాటు ఎస్సీ ఎస్టీ,బీసీ హాస్టల్స్ ఏర్పాటు చేసి నిరుపేద పిల్లలనుఆదుకోవాలని డిమాండ్ చేస్తాఉన్నాం లేనియెడల ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.

# గ్రేటర్ వరంగల్‌ను వరద ముంపు ముప్పు నుండి శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

- **డ్రైన్ డక్ట్ లు, రీటైనింగ్ వాల్స్ నిర్మాణం, నాలాలు,డ్రైన్స్ విస్తరించాలి**
- **హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద**
- **కుడా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వరద ముంపు నుండి రక్షణ చర్యలపై జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సమీక్ష**



**వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి):**
గ్రేటర్ వరంగల్ నగరానికి వరద ముంపు ముప్పు నుండి తప్పించేందుకు శాశ్వతమైన పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలను అధికారులు సమన్వయం తో రూపొందించాలని వరంగల్, హనుమకొండ,డాక్టర్ సత్య శారదజ్జాల కలెక్టర్లు స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో వరద ముంపు బారీ నుండి నగరాన్ని రక్షించేందుకు మున్సిపల్, రెవెన్యూ, సాగు నీటిపారుదల, రెవెన్యూ, కుడా ఇతర శాఖల అధికారులతో కలెక్టర్లు, గ్రేటర్ కమిషనర్ లు రూపొందించాల్సిన సమగ్ర ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. నగరం లోనికి ప్రధానంగా వరద నీరు ఏయే ఎగువ ప్రాంతాల నుండి వస్తుంది, ఉన్న నాలాలు, వాటి సామర్థ్యం, కచ్చా నాలాలు, గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో ఉన్న చెరువులు, ముంపు కాలనీలు, డ్రైన్ డక్టులు, ప్రస్తుతం చెరువుల పరిస్థితి, ఆక్రమణలు, నగరం నుండి వరద నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు ఉన్న మార్గాలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, డ్రైన్ డక్టుల నిర్మాణం, నాలాలు, డ్రైనేజీల విస్తరణ, నిర్మాణ వ్యయం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగరంలో భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా వరద ముంపు నుండి తప్పించేందుకు శాశ్వత సమగ్ర ప్రణాళిక ను రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఈ మేరకు నిపుణుల సలహాల మేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ వరద ముంపు శాశ్వత నివారణకు పటిష్టమైన ప్రణాళిక తయారు చేయాలన్నారు. వరద నీరు కాలనీల నుండి నేరుగా నగరం నుండి బయటికి వెళ్లే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలో అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, మున్సిపల్, ఇరిగేషన్ ఎస్ఈ లు సత్య నారాయణ, రాంప్రసాద్, కుడా సీపీవొ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ, వరంగల్ ఆర్డీవో లు రాథోడ్ రమేష్, సుమ, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- **బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం**
- **నిందితుడికి శిక్ష పడేవిధంగా కృషిచేసిన దర్యాప్తు ఐపిఎస్ లు అశోక్ కుమార్,సంకీర్త్**
- **దర్యాప్తు అధికారులను, కోర్టు పోలీస్ సిబ్బందిని అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ శబరీష్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కోర్టులో వాజేడు కు చెందిన పోక్సో కేసులో నిందితుడిపై నేరము నిరూపణ జరిగి నిందితుడికి జీవిత ఖైదు/20 ఏండ్ల కఠిన కారాగార జైలుశిక్షతో పాటు రూ. 9 వేల జరిమానా విధించడం జరిగిందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా బాధితురాలికి రూ. 10 లక్షల రూపాయలు నష్ట పరిహారం అందించాలని కోర్టు తీర్పు వచ్చిందని తెలిపారు. వాజేడు పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వారు ఎస్సై హరీష్,మొదటి దర్యాప్తు అధికారి ఐపిఎస్ అధికారి అశోక్ కుమార్, రెండవ దర్యాప్తు అధికారి ఐపిఎస్ అధికారి సంకీర్త్,స్పెషల్ పిపి పిపి రాంసింగ్,సిడిఓ నాగరాజు అని తెలిపారు.నిందితుడు సోడి సందీప్,బొమ్మనపల్లి గ్రామం, వాజేడు మండలం ములుగు జిల్లాకు చెందినవాడని అన్నారు.ఈ కేసులో నిందితుడికు శిక్ష పడేవిధంగా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు అశోక్ కుమార్, సంకీర్త్ ను,కేసు ట్రయల్ ను సమర్థవంతంగా నడిపించిన పోలీస్ అధికారులను, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్ సింగ్, కోర్టు కానిస్టేబుల్ నాగరాజులను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

**-రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**సంగెం,నవంబర్04(ప్రజాజ్యోతి):** మండలంలోని బిక్కోజినాయక్ తండా గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంగళవారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఐటీడీఏ సంబంధిత అధికారులతో కలిసి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని,రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,కాంగ్రెస్ పార్టీనాయకులుకందగట్లనరహరి,నరసింహనాయక్,ఎం.డి.పాషా ,వంశీ నాయక్,లక్ష్మణ్ నాయక్,బానోత్ కిషన్ నాయక్,ప్రభుత్వ అధికారులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ లో తడిసిన ధాన్యాన్ని పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు- చిట్యాల సోమన్న**




**పాలకుర్తి నవంబర్ 04/ ప్రజా జ్యోతి/** ఇటీవల మొంథా తుఫాన్ లో తడిసిన ధాన్యం పత్తి వల్ల నష్టపోయిన రైతుల పంటను అంచనావేసి నష్టపరిహారం చెల్లించాలని, షరతు లేకుండా తడిసిన ధాన్యాన్ని పత్తిని కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మండల కేంద్రం లోపంట నష్టపోయిన రైతాం గాన్ని ఆదుకొని సమ గ్రంగా సర్వే చేసి నష్ట పరిహారం ఇవ్వాలని పలు డిమాండ్లతో తహసిల్దార్ శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సోమన్న మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో రికార్డు స్థాయిలో పంటలు మునిగి కోతకు వచ్చిన వరి చేను కిందపడి తీవ్రంగా నష్ట పోయారని,విడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని , తడిసిన ధాన్యాన్ని పత్తి ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధి కారులు క్షేత్రస్థాయిలో పర్య టించి సమగ్రంగా సర్వే చేసి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వరి ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని. పత్తికి 70 వేల నష్ట పరిహారంచెల్లించాలని కోరారు. నష్టపరిహారం రైతులకు చెల్లిం చకుంటే సిపిఎం ఆధ్వ ర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వ హిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, పెండ్లి భాస్కర్, తోటరాజు, కరీం, పెద్దాపురం, సమ్మయ్య, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి




**వరంగల్ సిటీ, నవంబర్ 04(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట 43వ డివిజన్ పరిధిలోని ఆర్టీవీ, నాయుడు పెట్రోల్ పంప్ సర్కిల్ నుండి తిమ్మాపూర్ క్రాస్ రోడ్ వరకు వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై జరుగుతున్న వరుస ప్రమాదాలను నివారించాలని కోరుతూ శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు మంగళవారం మామునూరు సిఐ రమేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న దుకాణ సముదాయాల ముందు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. అందువల్ల వాహనదారుల రవాణాకు అసౌకర్యం కలిగి పెద్దఎత్తున రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సిఐ రమేష్ త్వరలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారస్తుల వల్ల ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు మరియు సత్యసాయి నగర్ వాసి తరగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వరంగల్ నేతలు



**వరంగల్ సిటీ, నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంత్రి సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ తూర్పు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి చేతి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్, కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి, పీసీసీ కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, యువజన నాయకులు చిన్న పటేల్, నాయకులు తిరునగిరి వెంకన్న, జన్ను ఆనంద్, సతీష్, రాజు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళ లో ఫ్రాన్స్ దేశస్థుల సందడి

**స్వామివారికి ప్రత్యేక పూజలు**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్04:** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం ఫ్రాన్స్ దేశస్థులు సందడి చేశారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎరిఫ్, ఎలిక్ లు ఆలయాన్ని సందర్శించారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరంఆలయపరిసరాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు కోటగుళ్ళ చరిత్రను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం అద్భుతమని కొనియాడారు.

# కాలనీల అభివృద్దే మా ధ్యేయం

**- రంగసాయిపేట ప్రాంత 23 కాలనీల అధ్యక్షులు వెల్లడి**



**వరంగల్ సిటీ, నవంబర్ 04(ప్రజాజ్యోతి):**రంగసాయిపేట కాలనీల డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో 23 కాలనీల అధ్యక్షులు మంగళవారం నగరంలోని బొల్లికుంట క్రాస్ రోడ్ దగ్గరలో గల ఓ రిసార్ట్ లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి గణేష్ నగర్ అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో కాలనీలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో కాలనీలను అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాలనీల కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి ఉల్ఫత్, గణేష్ నగర్ ఉపాధ్యక్షుడు నెల్లుట్ల శ్రీనివాస్, కోశాధికారి రాజు, టీచర్స్ కాలనీ అధ్యక్షులు దూలం అనిల్ కుమార్, వినాయక నగర్ కాలనీ సుభాష్ రావు, సత్య సాయి నగర్ కాలనీ అధ్యక్షులు తరగల శ్రీధర్, శ్రీరామ్ కాలనీ అధ్యక్షుడు నిమ్మల సదానందం, జయశంకర్ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జంగాల కాలనీ అధ్యక్షులు పస్తాం బిక్షపతి, తెలంగాణ కాలనీ అధ్యక్షులు పెద్ది ఎల్లయ్య, మంగళమ్మకుంట అధ్యక్షులు తేలు రాకేష్, ఏం ఏం నగర్ అధ్యక్షులు ఏలియా, లెనిన్ నగర్ అధ్యక్షులు కమలాకర్, రాంగోపాల్ పురం అధ్యక్షుడు జగపతి మరియు కాలనీల కార్యదర్శులు విజయగిరి మాల్యాద్రి, గంగిశెట్టి శ్రీనాథ్, అశోక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# .శ్రీఆంజనేయ స్వామి దేవాలయానికి శఠగోపం,ఉద్దరిని అందజేత



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్04:**గణపురం మండల కేంద్రంలో శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి కార్తీక మాసంలోని మంగళవారం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన అమరాజి సతీష్ రాజు 47 వేల విలువ గల వెండి శఠగోపం ఉద్దరిని ఆలయ అర్చకులు శ్రీ వేణుగోపాలచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వెండి శఠగోపం అందజేసిన సతీష్ రాజులకు ఆలయ అర్చకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మకు అక్షరమాల ఓరియంటేషన్ శిక్షణ



**మంగపేట నవంబర్ 04 ప్రజాజ్యోతి:**
న్యూఇండియా లిట్రసీ ప్రోగ్రాం ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేధిక నందు మండల విద్యాశాఖ అధికారిని పోదెం మేనక అధ్యక్షతన అమ్మకి అక్షరమాల అనే ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ మరియు టాస్ జిల్లా సమన్వయకర్త పీర్ల కృష్ణ బాబు హాజరై అనంతరం మాట్లాడుతూ అమ్మకు అక్షరమాలనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనివార్య కారణాల వల్ల చదువుకు దూరమైనటువంటి పెద్ద వారిని మహిళలను మరల చదువు వైపు ప్రోత్సహించడం తద్వారా వయోజనులకు వృద్ధిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారిని పోదెం మేనక మాట్లాడుతూ అతివల్లో అక్షర జ్యోతులు వెలిగించాలని ప్రభుత్వం సంకల్పించింది నిరక్షరాస్యత నిర్మూలన అర్ధాంతరంగా చదువు మానేసిన వారికి విద్యనందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ చేశాయని, సంపూర్ణ అక్షరాస్యత ఆశయంగా ప్రత్యేక కార్యచరణతో మండల నిరక్షరాస్యుల గుర్తింపును చేపట్టారని అన్నారు. ఈ ప్రక్రియను మండల విద్యాశాఖ తో పాటు గ్రామీణ అభివృద్ధి శాఖలకు సహకారంతో ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాల సర్వే పారదర్శకంగా జరగాలి

**కొమ్ము రమేష్ యాదవ్ హెచ్చరిక**



**నెక్కొండ, నవంబర్ 4:(ప్రజా జ్యోతి):**తుఫాన్ ప్రభావంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అనేక గ్రామాల్లో పంటలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. ఈ క్రమంలో అధికారులు ప్రస్తుతం గ్రామాల వారీగా పంట నష్టాల సర్వే చేపట్టారు. ఈ సర్వే పూర్తయిన వెంటనే నష్టపోయిన రైతుల జాబితాను గ్రామపంచాయతీలలో ప్రదర్శించి పారదర్శకత పాటించాలని ప్రముఖ న్యాయవాది, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. నష్టపరిహారం ప్రకటనకు ముందు రైతుల వివరాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా అన్యాయం జరగకుండా ఉండుతుందని ఆయన పేర్కొన్నారు. లేనిపక్షంలో పార్టీ తరఫున ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం అలాగే అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రెడ్డిగుడిలో కార్తీక దీపోత్సవానికి భక్తుల విరాళాల వర్షం



**గణపురం ప్రజాజ్యోతి నవంబరు 04 :**గణపురం మండల కేంద్రంలోని చారిత్రక కాకతీయుల కళాక్షేత్రం శ్రీ నాగలింగేశ్వరాలయం రెడ్డిగుడిలో మంగళవారం నిర్వహించనున్న కార్తీక దీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రానికి చెందిన సూర్యదేవర స్రవంతి కార్తీక్ దంపతులు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి 15 లీటర్ల నూనె, 516 మట్టి ప్రమిదలను, దీపధూప పూజాసామగ్రి అందజేశారు. అదేవిధంగా వెలిశాల విజయలక్ష్మి పట్టాభి కుటుంబం కూడా 15 లీటర్ల నూనె, పట్టు వస్త్రాలు, పూజా సామగ్రి సమర్పించారు. అదేవిధంగా వంతెనగిరి ఉష అశోక్ దంపతులు 365 మట్టి ప్రమిదలను అందించి కార్యక్రమానికి తోడ్పడ్డారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపోత్సవం సందర్భంగా ఆలయం పరిసరాలు దీపలతో అలంకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**





**సంగెం,నవంబర్04(ప్రజాజ్యోతి):**
మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి భాస్కర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి భాస్కర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను ఓదార్చి పరమార్శించారు.అనంతరం ఆర్థిక సహాయం అందించారు.**కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడి కుమారుణ్ణి పరామర్శించిన ఎమ్మెల్యే:**తిమ్మాపురం గ్రామానికి చెంధిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు అడ్డగట్ల రమేష్ కుమారుడు అడ్డగట్ల విజయ్ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే మంగళవారం రోజున వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని అధైర్యపడొద్దు ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చి పరామర్శించారు.**మాజీ సర్పంచ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే:**మండలంలోని తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ మాధినేనిరాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నడని తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మంగళవారం రోజున ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా రాంరెడ్డి అరోగ్య పరిస్థితులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడవద్దని అండగా తాము ఉంటామని ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,నియోజకవర్గ అధికార ప్రతినిధి రమేష్,ఎఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చ నాగారాజు,నరసింహనాయక్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి.పాషా,బిసి సెల్ అధ్యక్షుడు గోపతి రవి యాదవ్,మండల నాయకులు కందగట్ల నరహరి,అంజన్ రావు వేల్పుల రాజు యాదవ్,గ్రామపార్టీ అధ్యక్షుడు దబ్బేట సారంగం,యూత్అధ్యక్షుడుఉడుతఅనిల్,నాయకులుకొలకనూరి యాకయ్య,శ్రీనివాస్,సదయ్య,రాజు,నాయకులు తదితరులు ఉన్నారు.

# అప్పుల భారంతో గొర్రెల కాపరి ఆత్మహత్య



**నల్లబెల్లి/ నవంబర్ 4 ( ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లె గ్రామంలో దుర్ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిండి కొమురయ్య (55) అప్పుల భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్దిపాటి వ్యవసాయం, గొర్రెల పెంపకానికి తీసుకున్న రుణాలు తీర్చలేక మానసిక వేదనకు గురైన ఆయన సోమవారం రాత్రి తన పొలంలో గడ్డి మందు తాగినట్లు సమాచారం.గమనించిన గ్రామస్థులు వెంటనే కొమురయ్యను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా మంగళవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుడు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. అప్పుల బాధతో ప్రాణాలు కోల్పోయిన కొమురయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# కోట గుళ్ళ దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్04 :**
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం నిర్వహించే దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కుమారుడు లండన్ వాసి మామిండ్ల మౌనిక, రఘు చందర్ గౌడ్ లు, శ్రీ బాలాజీ వెల్డింగ్ వర్క్స్ నిర్వాహకులు బాలాజీ సరోజన రాజయ్య దంపతుల కుమారులు బాలాజీ కిరణ్ వినీషా నవీన్ లు ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామ వాస్తవ్యులు పొలం సమ్మయ్య,సంతోష, అశోక్, మౌనిక దంపతులు గణపురం సాయి రత్న ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్ నిర్వాహకులు ఓ ల్లాల రాంబాబు సంధ్య కుమారులు అభిరామ్ అర్జున్ రాముా నూనె క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు దీపోత్సవానికి నూనె క్యాన్లను అందజేసిన వారికి కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాలంపేట జడ్పీ హైస్కూల్‌లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**



**వెంకటాపూర్ నవంబర్ 04 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో మంగళవారం 69 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సబ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై చల్ల రాజు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ముందుకు రావాలని,క్రీడలుశారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.క్రీడాస్ఫూర్తి ద్వారా క్రమశిక్షణ, జట్టు భావనపెరుగుతుందనితెలిపారు. అంతేకాకుండామత్తుపదార్థాలకు దూరంగాఉండాలనితాముఎంచుకున్నక్రీడల్లోఉత్తమప్రతిభనుకనబరచాలనివిద్యార్థులకుసూచించారు. ఈకార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు,పిఈటిలు క్రీడాకారులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులంలో జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం

**-ఈనెల 6 నుండి 8 వరకు జరగనున్న 11వ జోనల్ క్రీడా పోటీలు**



**రాయపర్తి నవంబర్ 4 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి 8 వరకు జరగబోయే 11వ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్ కు కావలసిన ఏర్పాటన్ని సర్వం సిద్ధమైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లను పరిశీలిస్తున్న కళాశాల పిడి, పీటీలు. ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు గ్రౌండ్ తో పాటు కావలసిన అన్ని అవసరాలను పూర్తి చేసినట్లు తెలిపారు.దీనిని జెడ్ వో విద్యా రాణి,డిసిఓ అపర్ణ జోనల్ కు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# సైట్ ఇంజనీర్ ను ఢీ కొట్టిన డోజర్ వాహనం

**- రోడ్డు మరమ్మతు పనులు చేస్తుండగా ఘటన - తీవ్ర గాయాలతో ఇంజనీర్ మృతి..**

**- గుట్టు చప్పుడు కాకుండా వాహనాన్ని తరలించిన కాంట్రాక్టర్**

**- స్థానికుల ఒత్తిడితో పోలీస్ స్టేషన్ కు తరలింపు -రాకేష్ కుటుంబానికి న్యాయం చేయాలని పరువురి డిమాండ్**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్04:** గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం సమీపంలో జరిగిన ప్రమాదంలో సైట్ ఇంజనీర్ రాకేష్ అక్కడికక్కడే మృతి చెందారు. మండలంలోని గణపురం గాంధీనగర్ మధ్య మేడారం జాతర సందర్భంగా బుర్రకాయల గూడెం. రైస్ మిల్లు ఎదురుగా రోడ్డుకు మరమ్మతు పనులు చేస్తుండగా కంపెనీ సైట్ ఇంజనీర్ మార్కింగ్ చేస్తున్న క్రమంలో డోజర్ వాహనం అతివేగంగా వచ్చి సైట్ ఇంజనీర్ ను ఢీకొట్టడంతో తోడ భాగం నుండి పురుషాంగానికి బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఢీ కొట్టిన వాహనాన్ని రైస్ మిల్లులో దాచి మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా తీసుకు వెళ్తున్న సందర్భంలో ప్రమాద విషయం బయటపడడంతో వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపురం మండలం కేశవాపురం గ్రామానికి చెందిన సర్వ రాకేష్ (32) అనే సైట్ ఇంజనీర్ గాంధీనగర్ గ్రామంలోని డాంబర్ ప్లాంట్ లో సైట్ ఇంజనీర్ గా రెండు ఏళ్లు గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో డాంబర్ ప్లాంట్ కు ప్యాచ్ వర్క్ కాంట్రాక్ట్ రావడంతో ఆ పనులు చేస్తున్నారు. సైట్ ఇంజనీర్ రాకేష్ పని స్థలం వద్ద మార్కింగ్ చేస్తున్న క్రమంలో డోజర్ వాహనం అతివేగంగా వచ్చి రాకేష్ ను కొట్టింది. దీంతో రాకేష్ కు తొడ భాగంలో తీవ్ర గాయాలు కావడంతో ఈ క్రమంలో గణపురంకు చెందిన కొందరు అటుగా వెళ్తున్న వారు గమనించి ఆయన వద్దకు వెళ్లి హార్ట్ బీట్( సి పి ఆర్) చేశారు. ఒక్కసారి కండ్లు తెరిచి చూసి అనంతరం మృతి చెందినట్లు తెలిపారు. కాగా కాంట్రాక్టర్ డోజర్ వాహనాన్ని ఓ రైస్ మిల్లులో దాచిపెట్టగా. విషయం తెలుసుకున్న విలేకరులు సంఘటన స్థలానికి చేరుకొని ఫోటోలు తీస్తుండగా కాంట్రాక్టర్ వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతిచెందిన రాకేష్ కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ అత్యుత్సాహం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



సోలిపురం గ్రామానికి చెందిన చేవెళ్ల మమత కుమారుడు రిస్విత్ (6) గత శుక్రవారం ఇంటి ఆవరణలో ఆడుకుంటూ ఉండగా ఎడమ కంటికి తీవ్ర గాయం కావడంతో ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే గ్రామానికి చెందిన శైలజ, పుష్ప, రాజిత, కవిత, మంజుల, మమత, లావణ్య, స్వప్న, రేణుక, స్వాతి కలిసి ఆర్థిక సహాయం కోసం ముందుకొచ్చారు.

వారి తరఫున శైలజ ప్రత్యేకంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. రిస్విత్ త్వరగా కోలుకోవాలని అందరూ ఆకాంక్షించారు.

# నేడు మల్లంపల్లి కెనాల్ దగ్గర ఎన్ హెచ్ రహదారి మూసివేత

**- ములుగు నుండి వచ్చే భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలి**

**- హన్మకొండ నుండి వచ్చే భారీ వాహనాలు వయా పర్కాల్,చిన్న వాహనాలు శ్రీనగర్ మీదుగా రావాలి**

**- నేషనల్ హైవే ఏఈ చైతన్య**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలకేంద్రం సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద జాతీయ రహదారి (ఎన్ హెచ్)బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 163వ జాతీయ రహదారిని తాత్కాలికంగా మూసి వేస్తున్నట్లు వాహనదారులు సహకరించాలని నేషనల్ హైవే ఏఈ చైతన్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కెనాల్ వద్ద రోడ్డు నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా వాహనాల రాకపోకలతో ఇబ్బందులు జరుగుతున్నందున ఒక్కరోజు బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ములుగు నుండి హన్మకొండ వెళ్లే భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలని,అదేవిధంగా హన్మకొండ నుండి వచ్చే భారీ వాహనాలు గూడెప్పాడ్ వయా పర్కాల్ మీదుగా చిన్న వాహనాలు శ్రీనగర్ భూపాల్ నగర్ మీదుగా ములుగు వెళ్లాలని తెలిపారు.వాహన దారులు సహకరించాలని ఆయన కోరారు.

# క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**- మండలంలోని బుధరావుపేట, మంగళ వారి పేట రెవిన్యూ పరిధిలో వివరాల సేకరణ**



**ఖానాపూర్ 04 :(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలో ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నేల వాలిన వరి పంట రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారం సేకరిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం కొరకు మండలంలోని బుదరావు పేట, మంగళ వారి పేట రెవిన్యూ పరిధిలో పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసుకుంటున్నారు. గతంలో పంట నష్టపోయిన వారికి కాకుండా, అనర్హులు ఆర్థిక సహాయం పొందారని విమర్శలు వచ్చిన నేపథ్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అంకుషావలి, రాజ్ కుమార్ పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిజమైన వరి పంట నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి సేకరిస్తున్నారు.

# పంట దిగుబడికి భూసార పరీక్షలు కీలకం

**-ఏవో అనుష**



**మహాముత్తారం,నవంబర్ 4. ప్రజాజ్యోతి:** మండలంలోని బోర్లగూడెం రైతు వేదికలో భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను మండల వ్యవసాయ అధికారి జి అనుష రైతులకు అందజేశారు. భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని భూసార పరీక్షల ఫలితాల అనుగుణంగా ఎరువులను వాడడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ. శివకృష్ణ, ప్రవళిక, శశివర్ధన్, ఉద్యాన విస్తరణ అధికారి రాందాస్ రైతులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పును గుర్తుచేసిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

**ప్రైవేట్ పాఠశాలలో ఆర్టిఐ పరిధిలోకి రావు**

**ఆర్టిఐ పేరుతో వేధింపులు వద్దు**

**వాడుప్స ప్రతినిధులు నడిపెల్లి సుధీర్ కుమార్, కార్తీక్ రావు రాజన్న,**



**ఎల్కతుర్తి నవంబర్ 04** (ప్రజా జ్యోతి):ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి పలువురు పౌరులు దాఖలు చేసిన ఆర్టిఐ దరఖాస్తులు అప్పీలు నేపథ్యంలో ట్రస్మా నేతృత్వంలో హనుమకొండ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఎల్కతుర్తి మండల ప్రతినిధులు మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ప్రెసిడెంట్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ, ప్రైవేటు విద్యాసంస్థలు లాభావేక్ష లేకుండా నిర్వహించబడుతున్నాయని గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రైవేట్ పాఠశాలలను స్థాపించడం మౌలిక వసతులు అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని అర్హతలు నెరవేర్చుతున్నామని తెలిపారు ఇప్పటికే విద్యార్థుల సంఖ్య ఫీజు వివరాలు యూ డైస్ డేటా ఎంట్రీ లో పొందుపరిచామన్నారు అదేవిధంగా 3,11,2025 తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యూ పి నెంబర్ 25772/2014 లో ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు ఆర్టిఐ చట్ట పరిధిలోకి రావని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరెడ్డి రాజన్న శివ సుధీర్ కుమార్ రాఘవచారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెప్పాడు వద్ద జాతీయ రహదారి పై భారీ వాహనాల దారి మళ్లింపు

**మల్లంపల్లి వాగు వంతెన వద్ద ట్రాఫిక్ మళ్లింపు౹ పోలీస్ రక్షణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ విజ్ఞప్తి**

**ఆత్మకూరు, నవంబర్ 4** (ప్రజాజ్యోతి):ములుగు జిల్లా మల్లంపల్లి మండలం జాతీయ రహదారి పై గల వాగు వంతెన వద్ద కాంక్రీట్ పనులు జరుగుతున్న సందర్భంగా ఐదు రోజులు ట్రాఫిక్ మళ్లింపుకు సహకరించాలని ఆర్ అండ్ బి అధికారులు పోలీస్ వారికి రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ నేషనల్ హైవే డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె.మనోహర్ (ఆర్ అండ్ బీ) పోలీస్ శాఖకు లేఖ రాసి మల్లంపల్లి వాగు వంతెన వద్ద రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం, పాత ఎన్ హెచ్ -202 రహదారి (కిమీ 150.0 నుండి 159.0 మరియు కిమీ 165.4 నుండి 186.0 వరకు)ను నాలుగు లైన్లుగా విస్తరించడంలో భాగంగా మల్లంపల్లి వాగు వద్ద (కిమీ 176o716) మైనర్ వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను వృద్ధి ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తోంది.రాబోయే నవంబర్ 5 ఉదయం నుండి వంతెన వద్ద కాంక్రీట్ పనులు ప్రారంభమవుతాయని, ఆ సందర్భంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భారీ వాహనాలు, లారీలను గూడెప్పాడు , పరకాల, రేగొండ, గంధినగర్, జంగాలపల్లి మార్గాల ద్వారా మళ్లించాలని సూచించారు.కేవలం తేలికపాటి వాహనాలు (లైట్ మోటార్ వెహికల్స్) మాత్రమే ఒక లైన్ ద్వారా అనుమతించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాఫిక్ నియంత్రణకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆత్మకూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను కోరారు.



# అంగరంగ వైభవంగా ఆరంభమైన బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర

**భక్తి - ప్రకృతి - పురాణ గాథల సమ్మేళనం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ బుగులోని గుట్ట**





**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 4:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి–జగ్గయ్యపేట గ్రామ పరిధిలోని బుగులోని గుట్టలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక భక్తుల పుణ్యక్షేత్రంగా మారింది.సహజ రాతిగుహలో స్వయంభూ రూపంలో దర్శనమిచ్చిన స్వామివారి ఆలయం తిరుమల తిరుపతిని తలపించేలా ఉంది.ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జరిగే జాతరలో వేలాది మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈరోజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి.

**ప్రకృతి మధ్యలో గుహ ఆలయం:**రేగొండ మండలానికి సమీపంలో ఉన్న ఈ బుగులోని గుట్ట శివారు ప్రాంతం సహజ సౌందర్యంతో కళకళలాడుతుంది.కొండల మధ్య పాత శిలల్లో ఏర్పడిన గుహలో స్వామివారి విగ్రహాలు ప్రతిష్ఠించబడి ఉన్నాయి.ఆ గుహలో శ్రీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారు,భూదేవి అమ్మవారు స్వయంగా శిలల్లోనే పుట్టి వెలసినట్లు స్థానికులు చెబుతారు.ఆలయంలో వెలసిన ఈ విగ్రహాలు వందల ఏళ్ల చరిత్ర కలిగినవిగా భావిస్తారు.గుహలోకి ప్రవేశించే క్రమంలో మెట్ల మార్గం ఏర్పాటుచేయబడింది. భక్తులు దాదాపు 800 మీటర్ల ఎత్తులో ఉన్న స్వామిని మెట్లు ఎక్కి దర్శించుకుంటారు.గుహలోని చల్లని వాతావరణం,దీపాల కాంతిలో మెరిసే విగ్రహాలు భక్తుల మనసును ఆవహిస్తాయి.

**భక్తి పర్వం – జాతర వైభవం:**ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జరిగే బుగులోనిగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి జాతరలో వేలాది మంది భక్తులు పాల్గొంటారు.ఈ సంవత్సరం నవంబర్ 4 నుండి 8 వరకు జాతర భక్తిశ్రద్ధలతో కొనసాగుతుంది. భక్తులు దూర దూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు,ఆటోలు,బస్సులు, ద్విచక్ర వాహనాల ద్వారా వచ్చి గుహలో స్వామివారిని దర్శించుకుంటున్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఘనపూర్ సర్కిల్, చిట్యాల సర్కిల్ సీఐలు, రేగొండ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది భద్రతా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతర సందర్భంగా గుట్ట పాదభాగం నుండి పైభాగం వరకు భక్తులతో కిటకిటలాడుతుంది.రాత్రివేళల్లో విద్యుత్ కాంతులతో మెరుస్తూ దేవాలయ ప్రాంగణం దేవతామయ వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**స్వామివారి నీటి కొనేరు పవిత్రత:**భక్తులు ఈ పవిత్ర నీటిలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకోవడం శుభకరమని నమ్మకం. కోనేరు నీటిని పవిత్ర తీర్థంగా తీసుకువెళ్లి పూజల్లో వినియోగిస్తారు. అక్కడక్కడ గుట్టలపై ప్రవహించే నీరు జాతర సమయంలో భక్తులలో మరింత ఉత్సాహం నింపుతుంది.

**సేవా కార్యక్రమాలు:**జాతర రోజుల్లో అన్నదాన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, త్రాగునీరు, టెంట్ వసతులు వంటి సేవా కార్యక్రమాలు స్థానిక సేవా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ శాఖలు, పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారు.

**పురాణగాథ – విశ్వాసం:**స్థానిక పురాణ కథనం ప్రకారం త్రేతాయుగంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఇక్కడ తపస్సు చేసినట్లు చెబుతారు. ఆ పుణ్యస్థలంలో స్వామివారు స్వయంభూ రూపంలో వెలసి భక్తుల పూజలు స్వీకరిస్తున్నారని నమ్మకం. ఈ కారణంగా ప్రతి భక్తుడు జీవితంలో కనీసం ఒక్కసారి అయినా ఈ బుగులోని గుట్ట ఆలయాన్ని దర్శించుకోవాలనే ఆకాంక్షతో వస్తారు.

**భక్తుల అనుభూతి:**భక్తులు చెబుతున్న మాటల్లో ఆత్మీయత స్పష్టంగా కనిపిస్తుంది "బుగులగుట్ట గుహలో స్వామివారి దర్శనం మనసుకు అపూర్వమైన ప్రశాంతతను ఇస్తుంది. గుహలో నూనె దీపాల కాంతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి రూపం కనిపిస్తే, అది తిరుమలలో దర్శనం పొందినంత ఆనందాన్ని ఇస్తుంది."

**ఆధ్యాత్మికత – విశ్వాసానికి ప్రతీక:**ప్రతి సంవత్సరం జాతర వేళ, ఈ ఆలయం ఆధ్యాత్మికతకు, భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తుంది. ప్రకృతి మధ్యలో, పర్వత గుహలో వెలసిన ఈ స్వామివారి దర్శనం భక్తుల జీవితాల్లో విశ్వాసాన్ని నింపుతోంది. అంగరంగ వైభవంగా జరిగే ఈ జాతరకు లక్షలాది భక్తులు తరలివచ్చి తమ మొక్కులు స్వామివారికి చెల్లించి తమ కుటుంబ సభ్యులు స్నేహితులు బంధుమిత్రులతో కలిసి పచ్చని వాతావరణం లో స్వామివారికి మొక్కులు చెల్లించి చెట్ల కింద వంటలు వండుకొని భుజించి ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరుతారు.స్వామి వారి జాతర కొందరికి ఆహ్లాదకరంగా ఆనందాన్ని కలిగిస్తుంది,మరికొందరికి ఆనందంతో పాటు ఆదాయాన్ని కూడా తెచ్చిపెడుతుంది.స్వామి వారి జాతర జరిగే ఐదు రోజుల కోసం చాలామంది చిరు వ్యాపారులతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తారు.జాతర జరిగే ఈ ఐదు రోజులలో భక్తులు వివిధ రూపాలలో దర్శనమిచ్చే స్వామివారిని దర్శించుకుని తెలియని అనుభూతి చెందుతారు. కొందరు భక్తులు స్వామివారిని తమ ఇలవేల్పుగా కొలుచుకుని స్వామివారికి వివిధ రూపాలలో మొక్కులు చెల్లించుకుని ధన్యులవుతారు.



# ఫోటోగ్రాఫర్ చిలుమల్ల బాబుకు 10 వేల ఆర్థిక సహాయం

**పాలకుర్తి నవంబర్ 04/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రం లోని ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యుడు ఇటీవల అనారోగ్య రిత్యా ఆపరేషన్ చేయించు కున్న చిలుమల్ల బాబు కు మంగళవారం వారి నివాసంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు వారిని పరమర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు రాపోలు రాము, కార్యదర్శి గజ్జిరాజు, జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ పట్టూరి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్లు బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్ధమాన శ్రీనివాస్, మార్గం సతీష్, కొత్తూరి మధు, గుగ్గిల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలి

**-తాత్కాలిక మరమ్మతులు, శాశ్వత పనుల వివరాలు రెండు రోజుల్లో సమర్పించాలి**

**-భవిష్యత్తు లో ముంపు నివారణ నిమిత్తం జిల్లా, మండలాల సమగ్ర కార్యా చరణ ప్రణాళిక వారం రోజుల్లో సమర్పించాలి**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 04 (ప్రజా జ్యోతి):** మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై వివరాల నమోదు పురోగతి, పునరుద్ధరణ కు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల వల్ల పంటలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అన్నారు పునరుద్దరణకు తాత్కాలిక శాశ్వత మరమ్మతు పనుల వివరాలను రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. అలాగే భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వానికి సమర్పించుటకు జిల్లా, మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, వ్యవసాయ, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, విద్యుత్, రెవెన్యూ, మునిసిపల్, పశు సంవర్ధక, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పత్తి కొనుగోలు పైన వ్యవసాయ, మార్కెటింగ్, జీన్నింగ్ మిల్లుల యాజమాన్యంతో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా ఫైర్ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, సిసిఐ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు పాలకుర్తిలో కార్తిక పౌర్ణమిన అఖండ జ్యోతి వెలుగులు

**పాలకుర్తి నవంబర్ 04/ ప్రజా జ్యోతి/** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అఖండ జ్యోతి వెలుగుతోందని వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛ నీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల పూర్తి చేయడం జరిగింది. అఖండ జ్యోతి వెలిగించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకూడదని మంగళవారం పోలీస్ సిబ్బందితో సీఐ జానకిరామ్ రెడ్డి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానంను, అఖండ జ్యోతి వెలిగించే ప్రదేశాన్ని పరిశీలించి తగిన జాగ్రత్తలుతీసుకోవాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్సై యాకూబ్ హుస్సేన్, లింగారెడ్డి లకు తెలిపారు. కార్తీక పౌర్ణమి ఉదయం నుంచి వచ్చే భక్తుల కోసం దర్శనానికి తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థాన సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి కానిస్టేబుల్ వెంకటరమణ, యాకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.




# కన్న సందీప్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు

**స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**

**ప్రజా జ్యోతి జఫర్ గఢ్‌నవంబర్ 04:** మంగళవారం జఫర్గఢ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్న సోమశేఖర్ కుమారుడు కన్న సందీప్ మరణించినందున కన్న సందీప్ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి తో పాటు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు , ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# కళా నైపుణ్యాల ప్రదర్శనకు చక్కటి వేదిక

**ఘనంగా యువజనోత్సవాలు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** జిల్లా యువజన ఉత్సవాలను మంగళవారం స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సాంస్కృతిక కళా రంగాలలోని అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. దీనివలన భవిష్యత్తులో ప్రతి చోట ఉద్యోగ అవకాశాలలోనూ సాఫ్ట్వేర్ రంగంలోనూ వీరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలోను ప్రత్యేక అంశంగా వీటిని తీసుకుంటారని విద్యార్థులు యువత గమనించాలని కోరారు. ప్రతి అంశంలోనూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లా తరపున రాష్ట్ర స్థాయి లోనూ జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనబరచాలన్నారు. ఇటువంటి పోటీలను యువత ఉపయోగించుకొని జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ యువజన ఉత్సవాలలో ప్రతిభ నైపుణ్యము కనబరిచి ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఈ పోటీలలో జానపద గేయాలు, జానపద నృత్యాలు, కథారచన ఉపన్యాసం, కవిత్వము, సైన్స్ మేళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కోదండరాములు, జిల్లా సైన్స్ అధికారి సి. హెచ్. ఉపేందర్, యువత పాల్గొన్నారు.



# రుద్రేశ్వర స్వామికి మహాబిల్వార్చన

**స్వామివారి పూజలో ఉపకమిషనర్ సంధ్యారాణి**

**హనుమకొండ 04 నవంబర్ (ప్రజాజ్యోతి):** చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా ఫిఫ్త్ జోన్ ఉప కమిషనర్ సంధ్యారాణి దేవాలయాన్ని సందర్శించారు వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి రుద్రేశ్వర స్వామి వారికి మహా బిల్వార్చన నిర్వర్తించిన అనంతరం ఆలయ నాట్యమండపంలో స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందించి మహా ఆశీర్వచనం చేయడం జరిగింది. తదనంతరం ఆలయంలో జరుగుతున్న కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పరిశీలించారు ఉప కమిషనర్ శ్రీ సంధ్యారాణి మాట్లాడుతూ రేపు జరగబోయే కార్తీక పౌర్ణమి వేడుకలకు దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్లను లైటింగ్ పారిశుద్ధ్య ఏర్పాట్లను మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని భక్తులు ఆధ్యాత్మిక భావనతో క్యూ పద్ధతి పాటిస్తూ స్వామి వారిని దర్శించుకోవాలని అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు అన్ని చేశామని ఆమె తెలిపారు. ఆలయ కార్య నిర్వాహణాధికారి డి అనిల్ కుమార్ ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.



## కోటగుళ్ల దీపోత్సవానికి అంకురార్పణ

**ఆలయంలో ప్రత్యేక పూజలు పంచ జ్యోతి ప్రజ్వలన**

**కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్04:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం నిర్వహించే దీపోత్సవ కార్యక్రమానికి మంగళవారం అంకురార్పణ జరిగింది. కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచజ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం 21 వేల మట్టి ప్రమిదలతో నిర్వహించే దీపోత్సవం సందర్భంగా శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.



## స్నేహితురాలి కి అండగా స్నేహం కోసం ఫౌండేషన్

**తరిగొప్పుల నవంబర్ 4 ప్రజాజ్యోతి :**సోలిపురం గ్రామానికి చెందిన 2008/09 బ్యాచ్ కి చెందిన చేవెళ్ల మమత కుమారు రిస్విత్ 6 ఇంటి ఆవరణం లో ఆడుకుంటూ ఎడమ కంటి లో బలం అయిన గాయం ఆఇంది అని తెల్సుకొని హైదరాబాద్ లో నివాసం ఉంటున్న మమత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని స్నేహం కోసం ఫౌండేషన్ తరుపున 22.000 రూపాయలు ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది స్నేహం కోసం ఫౌండేషన్. బాలుడి కంటి గాయం నేపథ్యంలో హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో జరుగుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు, బాధలో ఉన్న కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి ధైర్యం చెప్పారు. బాధను పంచుకుంటూ చికిత్స కోసమే ప్రత్యేకంగా రూ.22,000 ఆర్థిక సహాయం అందజేయడం ద్వారా స్నేహం అంటే ఏమిటో మరోసారి నిరూపించారు.“మిత్రులు అంటే పక్కన ఉండేవాల్లు కాదు%ొా% అవసరమైనప్పుడు ముందుగా చేరేవాల్లు అనే భావనకు ఇది నిజమైన ఉదాహరణగా నిలిచింది.మమతా కుటుంబం ఫౌండేషన్ అందించిన అండదండలకు కృతజ్ఞతలు తెలుపుతూ,“మా బాధను మీది అనుకుని చేసిన ఈ సహాయం మాకు ధైర్యం ఇచ్చింది” అని హృదయపూర్వకంగా స్పందించింది. ఈ ఘటనలో మానవత్వం ఇంకా బతికే ఉందని చెప్పే అద్భుత సందేశంగా నిలిచింది.ప్రాణాలు, బాధలు, కన్నీళ్లకు తెరలేవుఅయితే స్నేహం కోసం ఫౌండేషన్ వంటి చేతులు ఉన్నంతవరకూ ఎక్కడ బాధ, అక్కడ అండగా నిలబడాలనే సంకల్పం ఆగదు.అని ఫౌండేషన్ సభ్యులు అన్నారు.



## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు

**ప్రజా జ్యోతి జఫర్ గడ్నవంబర్ 04:**శివ-కేశవులకు ప్రీతికరంగా భావించే కార్తీకమాసంలో ఆర్యవైశ్య మహిళలు మంగళవారం వన భోజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీకమాసం ముందురోజు మహిళలు మంగళహారతులతో రామాలయం వద్ద గల ఉసిరిచెట్టు వద్ద దీపారాధన చేసి పూజలు జరిపారు. ఉసిరి చెట్టును ఈ మాసంలో పూజించడం, అదేవిధంగా దీపదానం చేయడం వలన మహా పుణ్యఫలితాలు వస్తాయని మహిళలు పేర్కొన్నారు. అనంతరం ఉసిరి చెట్టు కింద సహఫంక్తి భోజనాలు చేసారు.ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య, దొడ్డ ఉమ,. రేవతి. సమత సుమ .ధనలక్ష్మి స్వాతి ఉమా. ప్రావిణ్య. మాధవి. శిరీష. వైశాలి. విజయలక్ష్మి మాధురి. పాల్గొన్నారు



# జాగ్రత్తగా ఉండండి అధికారులు క్షేత్ర స్థాయి లోనే ఉండాలి

**కొనుగోలు చేసిన ధాన్యన్ని తరలించాలి రైస్ మిలర్స్ సహకరించగలరు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజాజ్యోతి) :** వర్ష నేపథ్యంలో వెంటనే తీసుకోవాల్సిన పలు జాగ్రత్తగా చర్యల పైన పోలీస్, రెవెన్యూ, మార్కెటింగ్, సివిల్ సప్లై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాల్లో కొనుగోలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. తేమశాతం రాని ధాన్యం మీద సరిపడా టార్పాలీన్లను కప్పి ఉంచి తడవకుండా కేంద్ర నిర్వాహకులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్లు లోడై వచ్చిన ధాన్యాన్ని తడవక ముందే వెంటనే దింపుకోవాలని కలెక్టర్ కోరారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.




# శభాష్ ‘గందే తలాంక్ భువన్’

**- కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులతో వరద బాధితులకు సహకారం అందజేత**

**వరంగల్ సిటీ, నవంబర్ 04(ప్రజాజ్యోతి):** మొంథా తుపాను దాటికి వరంగల్ నగరం చిగురుటాకుల వణికింది. లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగి ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారు. వాళ్ళ ఇబ్బందులు చూసిన ఓ బాలుడు తన కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులతో వరద బాధితులకు సహకారం అందించాడు. 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమారుడు గందే తలాంక్ భువన్ ప్రస్తుతం బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం తన తోటి విద్యార్థులతో కలిసి నగరంలోని ఎన్టీఆర్ నగర్లో వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలకు పాలు, బ్రెడ్, స్నాక్స్ బిస్కెట్ ప్యాకెట్స్, బూస్ట్, హార్లిక్స్ చాక్లెట్స్, మూంగ్దాల్ మిక్సర్ ప్యాకెట్స్ లాంటి వస్తువులు కలిపి 140 పొట్లాలు పంపిణీ చేశారు. చిన్న వయసులోనే పెద్ద మనసుతో ఇలాంటి సహాయం చేసే గుణం కలిగిన పిల్లలందరినీ కాలనీవాసులు మనస్ఫూర్తిగా అభినందించి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో గందె తలాంగ్ భువన్ తో పాటు పెల్లి షణ్ముఖ, పిన్న విహారి కృష్ణ, దయ, మంచన సంభవ్, రాజేష్, రాము, అఖిల్, కళ్యాణ్, శివ తదితరులు పాల్గొన్నారు.



# బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వర్చువల్ గా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కమిషనర్**




**వరంగల్ సిటీ, నవంబర్ 04(ప్రజాజ్యోతి):** నగరంలో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్ఐయుఏ ప్రతినిధులకు సూచించారు. మంగళవారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఏ) వారు నిర్వహించిన వర్చువల్ సమావేశంలో కమిషనర్ ప్రధాన కార్యాలయం నుండి పాల్గొని ప్లాంట్ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 100 టి పి డి సామర్ధ్యంతో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇందుకు సంబంధించి గతంలో నగరంలో చెత్త సేకరణకు చెందిన సమాచారం అందజేశామని, ఎన్ ఐ యు ఏ వారు నగరంలో క్షేత్ర స్థాయిలో వాస్తవ శానిటేషన్ స్థితి గతులను కూడా అధ్యయనం చేశారని అన్నారు. ఇందుకు సంబంధించి చెత్త సేకరణ విధానాలు, చెత్త తరలింపు పద్ధతులను సమగ్రంగా అధ్యయనం చేసిన నేపథ్యంలో ప్లాంట్ ఏర్పాటు అవసరమైన సామాగ్రి సమకూర్చుకొని ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఎన్ ఐ యు ఏ సభ్యులు అనురీత, దీప్తి ప్రతి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు విఫలం

-ప్రభుత్వం నిధులు విడుదల చేసిన దుర్వినియోగం -80లక్షల తో నిర్మించిన అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిరుపయోగం-మెమోరండం ఇవ్వడా నికి వెళ్లిన అందుబాటులో లేని అధికారులు

-సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి, ఉద్రిక్తం

-సిపిఐ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

-సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు.ప్రవీణ్ కుమార్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 4:** భూపాలపల్లి మున్సిపల్ పరిధి లోని 30 వార్డులలో కోతులను కుక్కలను అరికట్టడంలో అధికారులకు విఫలం చెందారని సిపిఐ జిల్లా నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, గురీజపెల్లి సుధాకర్ రెడ్డి, కోరిమి సుగుణ లు అన్నారు. కోతుల కుక్కల బెడదను నివారించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కోతులు,కుక్కల సమస్య విపరీతంగా ఉంద ని వాటిని నివారించడంలో అధికారుల వైఫల్యం ఉందన్నారు. పట్టణ కేంద్రంలో 30 వార్డులలో కోతులు చాలా మంది మహిళలను,పిల్లలను తీవ్రంగా ఎన్నోసార్లు గాయపర్చడం జరిగిందన్నారు. ఈ విషయంపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. పట్టణం లోని హనుమాన్ నగర్ లో 80లక్షల రూపాయలతో అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు వాటి నివారణకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ నిర్వహించకపోవడం వల్ల కోతులు,కుక్కల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. కోతులు కుక్కల పట్టడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ అధికారులు నిధులను దుర్వినియోగం చేస్తూన్నారని వారు ఆరోపించారు. అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం కలిసి కోతుల పట్టే బోన్ లను తీసుకొచ్చి నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు వాటిని వాడకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే కోతుల కుక్కల బెడదను అరికట్టకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అనంతరం కమిషనర్ కువినతిపత్రం ఇవ్వడం కోసమే అధికారులు నిరాకరించటంతో మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో సిపిఐ నాయకులు ఆఫీస్ గేట్ ను నెట్టుకొని లోపటికి పోయే ప్రయత్నం చేయగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నూకల చంద్రమౌళి,మాతంగి రామ్ చందర్,పల్లె కృష్ణ,నేరెళ్ల జోసెఫ్,వేముల శ్రీకాంత్,గోలి లావణ్య, సదానందం,గణగల జోగేష్ ,లోకిని రమేష్ ,గంప రాజు,పెదమాముల్ సంధ్య శ్రీలత స్వప్న సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శృంగేరి జగద్గురువులకు ఘన వీడ్కోలు

**ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి పయనం**

**ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ ఘన వీడ్కోలు**

**వేములవాడ,నవంబర్ 04 (ప్రజా జ్యోతి):**అనంత విభూషిత శ్రీ దక్షిణామ్నాయ శ్రీ శారదా శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారు మంగళవారం ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరారు.శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి సంపూర్ణ అనుగ్రహాశీస్సులతో తత్కరకమల సంజాతులైన స్వామి వారు, ధర్మవిజయ యాత్రలో భాగంగా 18 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో పలుక్షేత్రాలనుసందర్శించారు. హైదరాబాద్, కొంపల్లి,బాసర,వేములవాడ, భాగ్యనగరంలోని వివిధ ప్రాంతాల్లో స్వామి వారు భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించారు.స్వామి వారి శృంగేరి పీఠానికి బయల్దేరిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, నల్లకుంట శంకరమఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు రాధాకృష్ణ శర్మ గారు మరియు అనేక మంది భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 4( ప్రజాజ్యోతి):**

ఎలారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపర్డెంట్ మహేష్ బి గత ఆకస్మికంగా తనిఖీ చేసి తానా పరిసర ప్రాంతాలను పెండింగ్ కేసులను వాటి స్థితిగతులు పై తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు వివరాలను తెలుసుకొని శాంతి భద్రత పరిరక్షణ సంబంధించిన వివరాలు తెలుసుకున్నట్టు ప్రజలకు మరింత చేరువలు అయ్యే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని అన్నారు .విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యవేక్షణ చేసి ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉండాలని గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పెట్రోలింగ్ సమయము రౌడీ శీటర్లను తనిఖీ చేయాలని ప్రతిరోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టాలని ఆదేశించారు .ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణగా ఉండాలని ప్రజలతో మర్యాదకర పూర్వకంగా మాట్లాడాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎస్పీ గారి ,ఎస్ ఐ రాహుల్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పంటనష్ట సర్వేను పూర్తి చేయాలి

**వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరణ చేయాలి**

**-ఇండ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**హనుమకొండ 04 నవంబర్ (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ధర్మసాగర్,వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో నష్ట పోయిన పంటలు, రోడ్ల నష్టంపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశంపంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చేపట్టిన సర్వేను త్వరగా పూర్తి చేయాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కలిగిన పంటలు రోడ్ల నష్టం పై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మసాగర్, వేలేరు మండలాల్లో భారీ వర్షాలతో వివిధ పంటలు, పశు సంపద , రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్న వివరాలను, ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు, పంట నష్ట వివరాల నమోదు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారీ వర్షాలతో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున ధర్మసాగర్ రిజర్వయర్ గేట్స్ ఎత్తాలాన్నారు. భారీ వర్షాలు రెండు రోజులపాటు ఉన్నందున సాగునీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు చేపట్టాలన్నారు. క్లౌడ్ బరస్ట్ వరంగల్ లోనే చూపిస్తున్నందున రిజర్వాయర్ గేట్స్ నుండి నీటి విడుదల చేయాలన్నారు. పంటల నష్టం వివరాలను రైతులకు ఇబ్బందులు కలగకుండా నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారిపోయిందని, నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా లిబరల్ గా పంట నష్ట వివరాలు నమోదు చేయాలి. పలు గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యము కొట్టుకుపోయిందని, అలాగే తడిసిన ధాన్యము ని బాయిల్డ్ మిల్లులకు తరలించాలన్నారు. వర్షాలు ఉన్నందున వెంటనే కొనుగోలు చేయాలని డీఆర్డీవో మేన శ్రీను ను ఆదేశించారు.రోడ్ల పై ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఉనికిచర్ల నుండి రాపాకపల్లి వరకూ రోడ్డు బాగా లేదని దాన్ని బాగు చేయాలన్నారు. ప్రతిసారి సమస్య ఎదురవుతున్న పరిస్థితుల కారణంగా దేవునూరు లో లెవెల్ కాజ్ ను హై లెవెల్ కాజ్ గా చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. వాగు కు హద్దులు నిర్ణయించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లను బుధవారం నుండి ప్రారంభించి వారం రోజుల్లో తాత్కాలిక పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వేలేరు –కొత్తకొండ ల ఉన్న రోడ్డు స్ట్రెంతేనింగ్ చేయడం తో పాటు కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులకు సూచించారు. వేలేరు పాఠశాల సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. అధికారులు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. పేద ప్రజల పట్ల బాధ్యత గా పనిచేసే అధికారులు అంటే తనకు ఎంతో ఇష్టం అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పంటలు, రోడ్లు, పశు సంపద నష్టం పై సంబంధిత శాఖల అధికారులు అంచనాలను త్వరగా అందజేయాలన్నారు. పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రతిపాదనలు అధికారులు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,డిఆర్డిఓ మేన శ్రీను, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, ఇరిగేషన్ ఈ మంగీలాల్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ధర్మ సాగర్, వేలేరు తహసీల్దార్లు సదానందం, కోమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి,సాగు నీటిపారుదల, శాఖల అధికారులు పాల్గొన్నారు.